रजिस्ट्री सं. डी-२२१
**Registered No. D-221**
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. १५-००
**Price Rs. 15-00**
మూల్యము : రూ. 15-00

# भारत का राजपत्र
# The Gazette of India

भारत రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | गुरुवार | ७ नवंबर, २०२४ | अश्वयुजा | खंण्ड ३१ |
| **No.1** | **New Delhi** | **Thursday** | **7 November, 2024** | **Ashwayuja** | **Vol. 31** |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 7 నవంబరు, 2024 | ఆశ్వయుజ | సంపుటము 31 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 11th October, 2024

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Telecom Regulatory Authority of India Act, 1997 [Act No.24 of 1997], (2) The National Investigation Agnecy Act, 2008 [Act No.34 of 2008], (3) The Rights of Persons with Disabilities Act, 2016 [Act No.49 of 2016], (4) The Indian Institutes of Management Act, 2017 [Act No.33 of 2017] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

**శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ**

**(శాసన నిర్మాణ విభాగము)**

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 1997 (1997లోని 24వ చట్టము), (2) జాతీయ దర్యాప్తు ఏజెన్సీ చట్టము, 2008 (2008లోని 34వ చట్టము), (3) దివ్యాంగుల హక్కుల చట్టము, 2016 (2016లోని 49వ చట్టము), (4) భారతీయ సంస్థల నిర్వహణ చట్టము, 2017 (2017లోని 33వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 1997

## (1997లోని 24వ చట్టము)

**[28 మార్చి, 1997]**

**[1][టెలికమ్యూనికేషను సేవలను క్రమబద్ధం చేయుటకు, వివాదములను అధినిర్ణయం చేయుటకు, అపీళ్ళను పరిష్కరించుటకు మరియు టెలికాం రంగానికి చెందిన సేవా ప్రదాతలు మరియు వినియోగదారుల హితములను పరిరక్షించుటకు, టెలికాం రంగాన్ని ప్రోత్సహించి క్రమముగా వృద్ధి జరిగేటట్లు చూడడానికై భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ మరియు టెలికాం వివాదముల పరిష్కార మరియు అపిలేటు ట్రిబ్యునల్]ను స్థాపించుటకు మరియు అందుకు సంబంధించిన విషయములు లేదా దానికి ఆనుషంగికమైన విషయముల కొరకు నిబంధించుటకైన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క నలభై ఎనిమిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము-I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 1997 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది భారతదేశమంతటికీ విస్తరించును.

(3) ఇది 25 జనవరి, 1997వ తేదీన అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. (1) ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "నియత దినము" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థ స్థాపించబడిన తేదీ అని అర్థము;

[2][(ఎఎ) "అపిలేటు ట్రిబ్యునలు" అనగా 14వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన టెలికాం వివాదముల పరిష్కారము మరియు అపిలేటు ట్రిబ్యునలు అని అర్థము;]

(బి) "ప్రాధికార సంస్థ" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అని అర్థము;

(సి) "ఛైర్‌పర్సన్" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ అని అర్థము;

(డి) "నిధి" అనగా 22వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన నిధి అని అర్థము;

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టము యొక్క 2వ పరిచ్ఛేదము ద్వారా "టెలికమ్యూనికేషను సేవలను క్రమబద్ధీకరించుటకు భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ,"కు బదులుగా ఉంచడమైనది.
2. (24-1-2000 నుండి) అదే చట్టపు 3వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.

(ఇ) "లైసెన్సుదారు" అనగా నిర్దిష్టపరచబడిన పబ్లిక్ టెలికమ్యూనికేషను సేవలను అందించడానికై భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13వది) లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద లైసెన్సు ఈయబడిన ఎవరేని వ్యక్తి అని అర్థము;

[1][(ఇఎ) "లైసెన్సు దాత" అనగా భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13వది) లోని 4వ పరిచ్ఛేదము క్రింద లైసెన్సును మంజూరుచేయు కేంద్ర ప్రభుత్వము లేదా టెలిగ్రాఫ్ ప్రాధికార సంస్థ అని అర్థము;]

(ఎఫ్)"సభ్యుడు" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఈ పదపరిధిలో ఛైర్‌పర్సన్ మరియు వైస్-ఛైర్‌పర్సన్ చేరియుండును;

(జి) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(హెచ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఐ) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే చేయబడిన వినియమములు అని అర్థము;

(జె) "సేవా ప్రదాత" అనగా [2][సేవా ప్రదాతగా ప్రభుత్వము] అని అర్థము మరియు ఈ పదబంధ పరిధిలో లైసెన్సుదారు చేరివుందురు;

(కె) "టెలికమ్యూనికేషన్ సర్వీసు" అనగా తంతి, రేడియో, దృశ్యరూపక లేదా ఇతర ఎలక్ట్రో మేగ్నటిక్ సాధనముల ద్వారా చిహ్నములు, సిగ్నళ్ళు, వ్రాత, ఛాయాముద్రలు మరియు ఏదేని స్వభావమునకు చెందిన శబ్దములు లేదా మేధాసంపత్తి యొక్క ఏదేని ప్రసారము లేదా గ్రాహకమును అనుసరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచిన ఏదేని సర్వీసు (ఎలక్ట్రానిక్ మెయిల్, వాయిస్ మెయిల్, డేటా సర్వీసులు, శ్రవణ టెక్స్ సర్వీసులు, దృశ్య టెక్స్ సర్వీసులు, రేడియో పేజింగు మరియు సెల్యూలార్ మొబైల్ టెలిఫోను సర్వీసులతో సహా) కానీ బ్రాడ్‌కాస్టింగ్ సేవలు చేరివుండరాదు అని అర్థము;

[3][అయితే, కేంద్ర ప్రభుత్వము బ్రాడ్ కాస్టింగు సేవలతో సహా టెలికమ్యూనికేషను సేవగా ఇతర సేవను అధిసూచించవచ్చును.]

(2) ఈ చట్టములో ఉపయోగించబడి మరియు నిర్వచించబడని పదములు మరియు పదబంధములు, భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13వది) లేదా భారత వైర్‌లెస్ టెలిగ్రఫీ చట్టము, 1933 (1933లోని 17వది)లో నిర్వచించబడిన ఆ చట్టములతో వాటికి ఒసగబడిన అర్థములనే కలిగియుండవలెను.

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 3వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.
2. (24-1-2000 నుండి) అదే చట్టపు 3వ పరిచ్ఛేదము ద్వారా "ప్రభుత్వము"కు బదులుగా ఉంచదమైనది.
3. (24-1-2000 నుండి) అదే చట్టపు 3వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించదమైనది.

(3) జమ్మూ మరియు కాశ్మీరు రాజ్యము*లో అమలులో లేని శాసనమునకు ఈ చట్టములోని ఏదేని నిర్దేశమును, దానికి తత్సమానమైన శాసనము ఏదేని సదరు రాజ్యములో ఉన్నచో దానిని నిర్దేశముగా ఆ రాజ్యమునకు సంబంధించి అన్వయించబడవలెను.

## అధ్యాయము-II

## భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ

ప్రాధికార సంస్థ స్థాపన మరియు నిగమనము.

3. (1) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీనుండి ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అనబడే ఒక ప్రాధికార సంస్థ స్థాపించబడవలెను.

(2) సదరు ప్రాధికార సంస్థ ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, చర, స్థిరాస్తులను రెండింటినీ ఆర్జించుటకు, కలిగియుండుటకు మరియు పరిష్కరించుటకు మరియు కాంట్రాక్టు చేయుటకు అధికారముతో శాశ్వత ఉత్తరాధికారమును మరియు సామాన్య మొహరును కలిగియుండి పైన పేర్కొనబడిన పేరుతో ఒక నిగమిత సంస్థగా ఉండవలెను మరియు సదరు పేరుతో అది దావాలు వేయవచ్చును మరియు దానిపై దావాలు వేయబడవచ్చును.

[1][(3)ప్రాధికార సంస్థ, ఒక ఛైర్‌పర్సన్‌ను మరియు ఇరువురికి మించకుండా పూర్తికాలపు సభ్యులను మరియు ఇరువురికి మించకుండా పాక్షిక కాల సభ్యులను కలిగియుండవలెను. వారు కేంద్ర ప్రభుత్వముచే నియమించబడవలెను.]

(4) ప్రాధికార సంస్థ యొక్క ప్రధాన కార్యస్థానము కొత్త ఢిల్లీలో ఉండవలెను.

ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యుల నియామకమునకు అర్హతలు.

[2][4. ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులు, టెలికమ్యూనికేషను, పరిశ్రమ, విత్తీయ, గణన, న్యాయశాస్త్ర, నిర్వహణ లేదా వినియోగదారు వ్యవహారములలో ప్రత్యేక పరిజ్ఞానము మరియు వృత్తిపరమైన అనుభవము కలిగియున్న వ్యక్తుల నుండి కేంద్ర ప్రభుత్వముచే నియమించబడవలెను:

అయితే, ప్రభుత్వ సర్వీసులో ఉన్న లేదా ఉండివున్న వ్యక్తి, కార్యదర్శి లేదా అదనపు కార్యదర్శి పదవిని లేక భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి మరియు కార్యదర్శి పదవిని లేక కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వములో ఏదేని సమానమైన పదవిని మూడు సంవత్సరములకు తక్కువ కాని కాలావధికి నిర్వహించిననే తప్ప సభ్యునిగా నియమించబడరాదు.]

ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యుల పదవీకాలము, సేవా షరతులు మొదలైనవి.

5. (1) ఛైర్‌పర్సన్ లేదా సభ్యునిగా ఎవరేని వ్యక్తిని నియమించుటకు ముందు కేంద్ర ప్రభుత్వము సదరు వ్యక్తి అట్టి సభ్యునిగా తన కృత్యములను ప్రతికూలముగా ప్రభావితం చేయగల ఏవేని అట్టి విత్తీయపరమైన లేదా ఇతర హితమును కలిగియుండలేదని తనంతతానుగా తృప్తిచెందవలెను.

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 4వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదము (3)కు బదులుగా ఉంచడమైనది.
2. (24-1-2000 నుండి) అదే చట్టపు 5వ పరిచ్ఛేదము ద్వారా 4వ పరిచ్ఛేదమునకు బదులుగా ఉంచడమైనది.

* అక్టోబరు 30, 2019వ తేదీగల నెం.ఎస్.ఓ.3912(ఈ) అధిసూచన ద్వారా జమ్మూ మరియు కాశ్మీరు సంఘ రాజ్యక్షేత్రము మరియు లడక్ సంఘ రాజ్యక్షేత్రమునకు ఈ చట్టమును వర్తింపు చేయడమైనది.

[1][(2)ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులు, ఇందు కోసం కేంద్ర ప్రభుత్వము అధిసూచించునట్లుగా వారు తమ పదవిలో చేరిన తేదీ నుండి మూడు సంవత్సరములకు మించని కాలవధికి లేదా వారు అరువది ఐదు సంవత్సరముల వయసు నిండువరకు ఏది ముందైతే అప్పటి వరకు పదవియందుండవలెను.

(3) భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2000 (2000లో 2వది) ప్రారంభం తరువాత అట్టి ప్రారంభమునకు ముందు తక్షణమే ఛైర్‌పర్సన్‌గా నియమించబడి పదవియందున్న వ్యక్తి మరియు సభ్యునిగా నియమించబడి పదవియందున్న ప్రతియొక ఇతర వ్యక్తి తమ సంబంధిత పదవులను ఖాళీచేయవలెను మరియు అట్టి ఛైర్‌పర్సన్ మరియు అట్టి ఇతర సభ్యులు తమ పదవీకాలము లేదా ఏదేని కాంట్రాక్టు సర్వీసు గడువుకు ముందే సమాపనమయినందున మూడు నెలల వేతనము మరియు బత్తెములకు మించని నష్టపరిహారమును క్లెయిము చేయుటకు అర్హత కలిగియుండవలెను.]

(4) ప్రభుత్వ ఉద్యోగి [2][ఛైర్‌పర్సన్ లేదా పూర్తికాలిక సభ్యునిగా] అతని ఎంపిక జరిగిన తరువాత [3][సందర్భాన్నిబట్టి ఛైర్‌పర్సన్ లేదా పూర్తికాలిక సభ్యునిగా] పదవిలో చేరుటకు ముందుగా సర్వీసు నుండి పదవీ విరమణ చేయవలసి ఉంటుంది.

(5) ఛైర్‌పర్సన్ మరియు [4][పూర్తికాలిక సభ్యులకు] చెల్లించవలసిన జీతము మరియు బత్తెములు మరియు ఇతర నిబంధనలు మరియు సేవా షరతులు విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(6) ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని జీతము, బత్తెములు మరియు ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు అతని నియామకము తరువాత అతనికి అననుకూలముగా మార్చబడరాదు.

[5][(6ఏ) పాక్షికకాల సభ్యులు, విహితపరచబడునట్టి బత్తెములను పొందవలెను.]

(7) ఉప-పరిచ్ఛేదము (2)లో ఏమి ఉన్నప్పటికీ [6]**** ఒక సభ్యుడు-

(ఎ) మూడు మాసములకు తక్కువ కాని నోటీసును కేంద్ర ప్రభుత్వమునకు వ్రాత పూర్వకముగా ఇచ్చుట ద్వారా తన పదవిని వదిలివేయవచ్చును; లేదా

(బి) 7వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి అతనిని పదవి నుండి తొలగింపబడవచ్చును.

[7][(8) ఛైర్‌పర్సన్ మరియు పూర్తికాలిక సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ముందస్తు ఆమోదముతో తప్ప అట్టి పదవి నుండి వారు విరమించు తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి పాటు-

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదములు (2) మరియు (3)కు బదులుగా ఉంచడమైనది.
2. (24-1-2000 నుండి) అదేచట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా "సభ్యునిగా ఎంపిక"కు బదులుగా ఉంచడమైనది.
3. (24-1-2000 నుండి) అదేచట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా "సభ్యునిగా చేరుట"కు బదులుగా ఉంచడమైనది.
4. (24-1-2000 నుండి) అదేచట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా "ఇతర సభ్యులు"కు బదులుగా ఉంచడమైనది.
5. (24-1-2000 నుండి) అదేచట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించడమైనది.
6. (24-1-2000 నుండి) అదేచట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా "లేదా ఉప-పరిచ్ఛేదము (3)" అను పదములు, బ్రాకెట్లు మరియు అంకెను వదిలివేయడమైనది.
7. (28-5-2014 నుండి) 2014లోని 20వ చట్టపు 2వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదము (8)కు బదులుగా ఉంచడమైనది.

(ఎ) కేంద్ర ప్రభుత్వము లేదా ఏదేని రాజ్య ప్రభుత్వము క్రింద ఏదేని ఉద్యోగమును; లేదా

(బి) టెలికమ్యూనికేషను సర్వీసుల వ్యవహారములకు సంబంధించిన ఏదేని కంపెనీలో ఏదేని నియామకమును స్వీకరించరాదు.]

(9) ఛైర్‌పర్సన్ లేదా ఎవరేని ఇతర సభ్యుని పదవికి సంభవించిన ఖాళీని అట్టి ఖాళీ ఏర్పడిన తేదీ నుండి మూడు మాసముల కాలావధిలోగా భర్తీ చేయవలెను.

[1] * * * * *

ఛైర్‌పర్సన్ మరియు వైస్-ఛైర్‌పర్సన్‌ల అధికారములు.

6. (1) ఛైర్‌పర్సన్, ప్రాధికార సంస్థ వ్యవహారముల నిర్వహణలో సాధారణ అధీక్షణ మరియు ఆదేశములకు చెందిన అధికారములను కలిగియుండవలెను మరియు అతను ప్రాధికార సంస్థ సమావేశములకు అధ్యక్షత వహించుటకు అదనముగా విహితపరచబడునట్టి అధికారములను మరియు కృత్యములను వినియోగించవలెను మరియు నిర్వర్తించవలెను మరియు అట్టి ఇతర అధికారములను మరియు కృత్యములను నిర్వర్తించవలెను.

(2) కేంద్ర ప్రభుత్వము సభ్యులలో ఒకరిని అతను ప్రాధికార సంస్థచే అతనికి విహితపరచబడునట్టి లేదా ప్రత్యాయోజనము చేయబడునట్టి ఛైర్‌పర్సన్ అధికారములను వినియోగించుచు మరియు అట్టి కృత్యములను నిర్వర్తించునో అతనిని ప్రాధికార సంస్థ వైస్-ఛైర్‌పర్సన్‌గా నియమించవచ్చును.

కొన్ని పరిస్థితులలో పదవి నుండి సభ్యుని తొలగింపు మరియు తాత్కాలిక నిలుపుదల.

7. (1) కేంద్ర ప్రభుత్వము,-

(ఎ) దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడిన; లేదా

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడియున్న అపరాధమునకు దోషస్థాపితుడైన; లేదా

(సి) సభ్యునిగా వ్యవహరించుటకు శారీరకముగా లేదా మానసికముగా అసమర్థుడైన; లేదా

(డి) సభ్యునిగా అతని కృత్యములకు ప్రతికూలముగా పరిణమించదగు అట్టి విత్తీయ లేక ఇతర హితమును ఆర్జించిన; లేదా

(ఇ) ప్రజాహితమునకు ప్రతికూలముగా అతను పదవిలో కొనసాగుటకు తన పదవిని దుర్వినియోగపరచిన ఎవరేని సభ్యుడిని పదవి నుండి తొలగించవచ్చును.

[2][(2) అట్టి విషయములో అతను విన్నవించుకొనుటకు తగిన అవకాశము ఇవ్వబడిననే తప్ప ఉప-పరిచ్ఛేదము(1)లోని ఖండము (డి) లేదా ఖండము (ఇ) క్రింద అతని పదవి నుండి అట్టి సభ్యుని తొలగించబడరాదు.]

---

1. (28-5-2014 నుండి) 2014లోని 20వ చట్టపు 2వ పరిచ్ఛేదము ద్వారా విశదీకరణను వదిలివేయడమైనది.
2. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 7వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదములు (2) మరియు (3)కు బదులుగా ఉంచడమైనది.

సమావేశములు.

8. (1) ప్రాధికార సంస్థ, వినియమముల ద్వారా నిబంధించబడునట్టి సమయములు మరియు ప్రదేశములలో సమావేశము కావలెను మరియు దాని సమావేశములలోని (అట్టి సమావేశములలోని కోరంతో సహా) వ్యవహార నిర్వహణకు సంబంధించి అట్టి ప్రక్రియా నియమావళిని పాటించవలెను.

(2) ఛైర్‌పర్సన్ ఏదేని కారణముచేత ప్రాధికార సంస్థ సమావేశమునకు హాజరు కాలేకపోయినచో వైస్-ఛైర్‌పర్సన్ మరియు అతను హాజరులో లేనపుడు, సమావేశమునకు హాజరైన సభ్యులచే వారిలో నుండి ఎంపిక చేయబడిన ఎవరేని ఇతర సభ్యుడు అట్టి సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

(3) ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమావేశ సమక్షమున ఉత్పన్నమగు అన్ని ప్రశ్నలు, హాజరయి మరియు ఓటింగు చేయు సభ్యుల మెజారిటీ ఓట్ల ద్వారా నిర్ణయించబడవలెను మరియు సమానమైన ఓట్లు వచ్చిన సందర్భములో ఛైర్‌పర్సన్ లేదా అతను హాజరులో లేనపుడు, అధ్యక్షత వహించు వ్యక్తి రెండవ లేదా నిర్ణాయక ఓటును కలిగియుండవలెను.

(4) ప్రాధికార సంస్థ దాని సమావేశముల వ్యవహార నిర్వహణ కొరకు వినియమములను చేయవచ్చును.

ఖాళీలు, మొదలగు ప్రాధికార సంస్థ యొక్క శాసనిక చర్యల శాసన మాన్యత కోల్పోకుండా చేయుట.

9. ప్రాధికార సంస్థ ఏ చర్య లేదా శాసనిక చర్య-

(ఎ) ప్రాధికార సంస్థలో ఏదేని ఖాళీ లేదా దాని ఏర్పాటులో ఏదేని లోపము; లేదా

(బి) ప్రాధికార సంస్థ సభ్యునిగా వ్యవహరించే వ్యక్తి నియామకములో ఏదేని లోపము; లేదా

(సి) ప్రాధికార సంస్థ ప్రక్రియలో కేసు యోగ్యతలకు భంగము వాటిల్లని ఏదేని క్రమరాహిత్యము ఉన్నదను కారణముచేత మాత్రముననే శాసనమాన్యతను కోల్పోరాదు.

ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగులు.

10. (1) ఈ చట్టము క్రింద తన కృత్యములను సమర్థవంతముగా నిర్వర్తించుటకు అది అవసరమని భావించునట్టి అధికారులను మరియు అట్టి ఇతర ఉద్యోగులను ప్రాధికార సంస్థ నియమించుకొనవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించదగు జీతము మరియు బత్తెములు మరియు ఇతర సేవా షరతులు [1][విహితపరచబడు]నట్లుండవలెను.

[2][అయితే, ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించదగు జీతము మరియు బత్తెములు మరియు ఇతర సేవా షరతులకు సంబంధించి భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2000 (2000లోని 2వది) ప్రారంభమునకు ముందుగా చేయబడిన ఏదేని వినియమము, 35వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (సిఎ) క్రింద చేసిన నియమావళి అధిసూచన తరువాత వెంటనే ప్రభావ రహితమవుతుంది.]

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 8వ పరిచ్ఛేదము ద్వారా "వినియమముల ద్వారా నిర్ధారించబడిన"కు బదులుగా ఉంచడమైనది.
2. (24-1-2000 నుండి) అదేచట్టపు 8వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించడమైనది.

## అధ్యాయము-III

## ప్రాధికార సంస్థ అధికారములు మరియు కృత్యములు

11. [1][(1)భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13వది)లో ఏమి ఉన్నప్పటికీ, ప్రాధికార సంస్థ కృత్యములు- ప్రాధికార సంస్థ కృత్యములు.

(ఎ) ఈ క్రింది విషయములపై తనంతట తానుగా లేదా లైసెన్సు దాత అభ్యర్థనపై ఈ క్రింది విషయములపై సిఫారసులను చేయవలెను, అవేవనగా:-

(i) కొత్త సేవా ప్రదాతను పరిచయము చేయు అవసరము మరియు సమయము;

(ii) సేవా ప్రదాతకు లైసెన్సు నిబంధనలు మరియు షరతులు;

(iii) లైసెన్సు నిబంధనలు మరియు షరతులను పాటించనందుకు లైసెన్సు ప్రతిసంహరణ;

(iv) టెలికమ్యూనికేషను సేవలలో పెరుగుదలకు వీలు కల్పించడానికిగాను అట్టి సేవల నిర్వహణలో పోటీకి వీలు కల్పించడానికి మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి చర్యలు;

(v) సేవా ప్రదాతలచే అందించబడిన సేవలలో సాంకేతిక పరిజ్ఞాన మెరుగుదలలు;

(vi) నెట్‌వర్క్‌లో ఉపయోగించిన సాధన సామాగ్రిని తనిఖీచేసిన తరువాత సేవా ప్రదాతలచే ఉపయోగించబడు సాధన సామాగ్రి రకం;

(vii) టెలికమ్యూనికేషను సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి మరియు సాధారణముగా టెలికమ్యూనికేషను పరిశ్రమకు సంబంధించి ఏదేని ఇతర విషయము కొరకు చర్యలు;

(viii) లభ్యముగా ఉన్న స్పెక్ట్రమ్‌ను సమర్థవంతముగా నిర్వహించుట;

(బి) ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(i) లైసెన్సు నిబంధనలు మరియు షరతులను పాటించునట్లు చూచుట;

(ii) భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2000 (2000లోని 2వది) ప్రారంభమునకు ముందుగా మంజూరు చేయబడిన లైసెన్సు నిబంధనలు మరియు షరతులలో ఏమి ఉన్నప్పటికీ, సేవా ప్రదాతల మధ్య అంతర అనుసంధానత యొక్క నిబంధనలు మరియు షరతులను నిర్ణయించుట;

(iii) వివిధ సేవా ప్రదాతల మధ్య సాంకేతిక అనుకూలత మరియు సమర్థవంతమైన అంతర అనుసంధానము ఉండేటట్లు చూచుట;

(iv) టెలికమ్యూనికేషను సేవలను అందించుట నుండి పొందిన తమ ఆదాయమును సేవా ప్రదాతలు పంచుకొనుటలో ఏర్పాటును క్రమబద్ధము చేయుట;

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 9వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదము (1)కు బదులుగా ఉంచడమైనది.

(v) సేవా ప్రదాతలు అందించే సేవ నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించుట మరియు టెలికమ్యూనికేషను సేవా వినియోగదారుల హితమును కాపాడుటకుగాను సేవా ప్రదాతలచే అందించబడే సేవా నాణ్యతను కలిగివుండునట్లు చూచుట మరియు నియతకాలికముగా సర్వేను నిర్వహించుట;

(vi) వివిధ సేవా ప్రదాతల మధ్య స్థానిక మరియు చాలా దూరపు టెలికమ్యూనికేషన్ సర్క్యూట్లను ఏర్పాటు చేయుటకు కాలావధిని నిర్ధారించుట మరియు అట్లు జరుగునట్లు చూచుట;

(vii) అంతర అనుసంధాన కరారులు మరియు వినియమములలో నిబంధించబడునట్టి అన్ని ఇతర విషయముల రిజిష్టరును నిర్వహించుట;

(viii) ఖండము (vii) క్రింద నిర్వహించిన రిజిష్టరును, వినియమములలో నిబంధించబడునట్టి ఫీజును చెల్లించిన మీదట మరియు అట్టి ఇతర ఆవశ్యకతలను నిర్వర్తించిన మీదట ఎవరేని పబ్లిక్ సభ్యునికి తనిఖీ చేయుటకు అందుబాటులో ఉంచుట;

(ix) సార్వత్రిక సేవా బాధ్యతలను సమర్థవంతముగా నిర్వర్తించునట్లు చూచుట;

(సి) వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి రేట్లకు మరియు అట్టి సేవలకు సంబంధించి ఫీజులు మరియు ఇతర ఛార్జీలను విధించవలెను;

(డి) కేంద్ర ప్రభుత్వముచే దానికి అప్పగించబడునట్టి లేదా ఈ చట్టములోని నిబంధనలను అమలుపరచుటకు అవసరమగునట్టి పరిపాలకపరమైన మరియు విత్తీయపరమైన కృత్యములను నిర్వర్తించవలెను:

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదములోని ఖండము (ఎ)లో నిర్దిష్టపరచబడిన ప్రాధికార సంస్థ సిఫారసులకు కేంద్ర ప్రభుత్వము బద్ధమై ఉండదు:

అంతేకాకుండా, సేవా ప్రదాతకు జారీ చేయబడు కొత్త లైసెన్సుకు సంబంధించి ఈ ఉప-పరిచ్ఛేదపు ఖండము (ఎ)లోని ఉప-ఖండములు (i) మరియు (ii)లో నిర్దిష్టపరచబడిన విషయములకు సంబంధించి ప్రాధికార సంస్థ సిఫారసులను కేంద్ర ప్రభుత్వము కోరవలెను మరియు ప్రాధికార సంస్థ, ప్రభుత్వము సిఫారసులను కోరిన తేదీ నుండి అరువది దినముల కాలావధిలోగా తన సిఫారసులను పంపించవలెను:

అంతేకాకుండా ఇంకనూ, ప్రాధికార సంస్థ, ఈ ఉప-పరిచ్ఛేదపు ఖండము (ఎ)లోని ఉప-ఖండములు (i) మరియు (ii) క్రింద సిఫారసులను చేయు నిమిత్తము అవసరమగునట్టి సమాచారము మరియు పత్రములను పంపించమని కేంద్ర ప్రభుత్వమును అభ్యర్థించవచ్చును మరియు ఆ ప్రభుత్వము, అట్టి అభ్యర్థన అందిన నాటి నుండి ఏడు దినముల కాలావధిలోగా అట్టి సమాచారమును అందించవలెను.

అంతేకాకుండా ఇంకనూ, కేంద్ర ప్రభుత్వము, రెండవ వినాయింపులో నిర్దిష్టపరచిన కాలావధిలోగా లేదా కేంద్ర ప్రభుత్వము మరియు ప్రాధికార సంస్థ మధ్య పరస్పరం అంగీకరించబడునట్టి కాలావధిలోగా ప్రాధికార సంస్థ నుండి ఎట్టి సిఫారసులు అందనిచో సేవా ప్రదాతకు లైసెన్సును జారీ చేయవచ్చును;

అంతేకాకుండా ఇంకనూ, కేంద్ర ప్రభుత్వము, ప్రాధికార సంస్థ సిఫారసులను పర్యాలోచించిన మీదట అట్టి సిఫారసును స్వీకరించరాదని లేదా మార్పులు చేయవలసిన అవసరమున్నదని ప్రథమ దృష్ట్యా అభిప్రాయమునకు వచ్చినచో, సదరు సిఫారసులను పునఃపర్యాలోచన నిమిత్తం తిరిగి ప్రాధికార సంస్థకు పంపవలెను మరియు ప్రాధికార సంస్థ, అట్టి నిర్దేశము అందిన తేదీ నుండి పదిహేను దినములలోగా ప్రభుత్వముచే చేయబడిన అట్టి నిర్దేశమును పర్యాలోచించిన తరువాత తన సిఫారసును కేంద్ర ప్రభుత్వమునకు పంపవచ్చును. తదుపరి సిఫారసు ఏదేని ఉన్నట్లయితే అది అందిన తరువాత కేంద్ర ప్రభుత్వము అంతిమ నిర్ణయమును తీసుకొనవలెను.]

(2) భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13 చట్టము)లో ఏమి ఉన్నప్పటికినీ, ప్రాధికార సంస్థ, భారతదేశము వెలుపలి ఏదేని దేశమునకు సందేశములను ఏ రేట్లకు పంపించవలెనో అట్టి రేట్లతో సహా ఈ చట్టము క్రింద భారతదేశం లోపల మరియు భారతదేశము వెలుపల టెలికమ్యూనికేషను సేవలను ఏ రేట్లకు అందించవచ్చునో ఎప్పటికప్పుడు ఉత్తరువు ద్వారా అధికారిక రాజపత్రములో అధిసూచించవచ్చును:

అయితే, ప్రాధికార సంస్థ అదే రకమైన టెలికమ్యూనికేషన్ సేవలకుగాను, వివిధ వ్యక్తులకు లేదా వ్యక్తుల వర్గమునకు వివిధ రేట్లను అధిసూచించవచ్చును మరియు పైన పేర్కొన్నట్లుగా వివిధ రేట్లను నిర్ణయించినపుడు ప్రాధికార సంస్థ అందుకు గల కారణములను నమోదు చేయవలెను.

(3) [1][ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద] దాని కృత్యములను నిర్వర్తించునపుడు ప్రాధికార సంస్థ, భారతదేశ సార్వభౌమత్యం మరియు అఖండత, రాజ్య భద్రత, విదేశాలతో స్నేహపూర్వక సంబంధములు, పౌర భద్రత, సభ్యత లేదా నైతికత హితమునకు విరుద్ధముగా వ్యవహరించరాదు.

(4) ప్రాధికార సంస్థ, దాని అధికారములను వినియోగించునపుడు మరియు దాని కృత్యములను నిర్వర్తించునపుడు పారదర్శకత ఉండునట్లు చూడవలెను.

సమాచారమును తెప్పించుకొనుట, దర్యాప్తులు నిర్వహించుట మొదలగు వాటికి ప్రాధికార సంస్థ యొక్క అధికారములు.

12. (1) ప్రాధికార సంస్థ అట్లు చేయుట ఆవశ్యకమని భావించినపుడు, ఈ క్రింది విధముగా వ్రాతపూర్వక ఉత్తరువు ద్వారా అది ఆదేశించవచ్చును,-

(ఎ) ప్రాధికార సంస్థ దాని వ్యవహారములకు సంబంధించి అవసరమగునట్టి సమాచారము లేదా విశదీకరణను వ్రాతపూర్వకముగా దాఖలు చేయమని ఎవరేని సేవా ప్రదాతను ఏ సమయములోనైనా కోరుట;

(బి) ఎవరేని సేవా ప్రదాత వ్యవహారములకు సంబంధించి విచారణ చేయుటకు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులను నియమించుట; మరియు

(సి) ఎవరేని సేవా ప్రదాత యొక్క ఖాతా పుస్తకములు లేదా ఇతర పత్రములను తనిఖీ చేయుటకు దాని ఎవరేని అధికారులు లేదా ఉద్యోగులను ఆదేశించుట.

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 9వ పరిచ్ఛేదము ద్వారా ''ఉప-పరిచ్ఛేదము (1) క్రింద''కు బదులుగా ఉంచడమైనది.

(2) సేవా ప్రదాత వ్యవహారములకు సంబంధించి ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని విచారణ చేపట్టబడినపుడు,-

(ఎ) అట్టి సేవా ప్రదాత ఒక ప్రభుత్వ శాఖ అయినచో అట్టి ప్రభుత్వ శాఖకు చెందిన ప్రతియొక అధికారి;

(బి) అట్టి సేవా ప్రదాత ఒక కంపెనీ అయినచో, దాని యొక్క ప్రతియొక డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి; లేదా

(సి) అట్టి సేవా ప్రదాత ఒక ఫర్మ్ అయినచో, దాని యొక్క ప్రతియొక భాగస్వామి, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి; లేదా

(డి) ఖండములు (బి) మరియు (సి)లలో పేర్కొన్నట్టి వ్యక్తులలో ఎవరైనా ఒకరితో కార్యక్రమ సరళిలో వ్యవహారములను కలిగివున్న ప్రతియొక ఇతర వ్యక్తి లేదా వ్యక్తుల సంస్థ,

అతని అభిరక్షణ లేదా అట్టి విచారణకు సంబంధించిన అధికారములో ఉన్నట్టి లేదా విషయాంశమునకు సంబంధించిన అట్టి అన్ని ఖాతా పుస్తకములు లేదా ఇతర పత్రములను విచారణ జరుపు ప్రాధికారి సమక్షములో దాఖలు చేయుటకు బద్ధమైయుండవలెను మరియు నిర్దిష్టపరచబడునట్టి సమయములోగా అతనికి అవసరమైన ఏదేని దానికి సంబంధించిన అట్టి వివరణ లేదా సమాచారమును కూడా సదరు ప్రాధికారికి ఇచ్చుటకు బద్ధమైయుండవలెను.

(3) ప్రతియొక సేవా ప్రదాత, విహితపరచబడునట్టి ఖాతా పుస్తకములను లేదా ఇతర దస్తావేజులను నిర్వహించవలెను.

(4) సేవా ప్రదాతలు సక్రమముగా కృత్యములను నిర్వర్తించుటకు ప్రాధికార సంస్థ తాను అవసరమని భావించునట్టి ఆదేశములను సేవా ప్రదాతలకు జారీచేయుటకు అధికారమును కలిగియుండవలెను.

ఆదేశములను జారీ చేయుటకు ప్రాధికార సంస్థకు గల అధికారము.

13. ప్రాధికార సంస్థ, 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దాని కృత్యములను నిర్వర్తించుటకుగాను, తాను అవసరమని భావించునట్టి ఆదేశములను ఆయా సమయములలో సేవా ప్రదాతలకు జారీ చేయవచ్చును:

[1][అయితే, 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్దిష్టపరచిన విషయములపై తప్ప 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద లేదా ఈ పరిచ్ఛేదము క్రింద ఎట్టి ఆదేశమును జారీ చేయరాదు.]

## [2][అధ్యాయము-IV

## అపిలేటు ట్రిబ్యునలు

అపిలేటు ట్రిబ్యునలు ఏర్పాటు.

14. కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా టెలికాం వివాదముల పరిష్కారము మరియు అపిలేటు ట్రిబ్యునలు అనబడు ఒక అపిలేటు ట్రిబ్యునలును ఈ క్రింది వాటి కొరకు ఏర్పాటు చేయవలెను.

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.
2. (24-1-2000 నుండి) అదే చట్టపు 11వ పరిచ్ఛేదము ద్వారా అధ్యాయము-IVకు బదులుగా ఉంచబడినది.

(ఎ) ఈ క్రింది వారి మధ్య ఏదేని వివాదమును న్యాయ నిర్ణయము చేయుటకు–

(i) లైసెన్సుదారు మరియు లైసెన్సీ మధ్య;

(ii) ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది సేవా ప్రదాతల మధ్య;

(iii) సేవా ప్రదాత మరియు వినియోగదారుల గ్రూపు మధ్య:

అయితే, ఈ క్రింది వాటికి సంబంధించిన విషయములో ఈ ఖండములోనిదేది వర్తించదు–

(ఏ) గుత్తాధిపత్యములు మరియు పరిమిత వర్తక కార్యకలాపముల చట్టము, 1969 (1969లోని 54వది) లోని 5వ పరిచ్ఛేదపు ఉప–పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన గుత్తాధిపత్యములు మరియు పరిమిత వర్తక కార్యకలాపముల కమీషను అధికార పరిధికి అధ్యధీనమైన గుత్తాధిపత్య వర్తక కార్యకలాపము పరిమిత వర్తక కార్యకలాపము మరియు అనుచిత వర్తక కార్యకలాపము;

(బీ) వినియోగదారు పరిరక్షక చట్టము, 1986 (1986లోని 68వది) లోని 9వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన వినియోగదారు వివాదముల పరిష్కార ఫోరం లేదా వినియోగదారు వివాదముల పరిష్కార కమీషను లేదా జాతీయ వినియోగదారు పరిష్కార కమీషను సమక్షములో విచారణ యోగ్యత గల ఒక వైయక్తిక వినియోగదారు చేసిన ఫిర్యాదు;

(సీ) టెలిగ్రాఫ్ ప్రాధికార సంస్థకి మరియు భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13వది) లోని 7బీ పరిచ్ఛేదపు ఉప–పరిచ్ఛేదము (1)లో పేర్కొన్నట్టి ఎవరేని ఇతర వ్యక్తి మధ్య వివాదము,

(బి) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఏదేని ఆదేశము, తీర్పు లేదా ఉత్తరువుపై అపీలును విచారించి పరిష్కరించుటకు.

[1][(సి)ఈయబడిన అధికారితా పరిధి, అధికారములు మరియు ప్రాధికారమును వినియోగించుట–

(i) సమాచార సాంకేతిక చట్టము, 2000 (2000లోని 21వది) క్రింద అపిలేటు ట్రిబ్యునలు; మరియు

(ii) భారతదేశ విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార చట్టము, 2008 (2008లోని 27వది) క్రింద అపిలేటు ట్రిబ్యునలు.]

14ఏ. (1) కేంద్ర ప్రభుత్వము లేదా ఒక రాజ్య ప్రభుత్వము లేదా ఒక స్థానిక ప్రాధికార సంస్థ లేదా ఎవరేని వ్యక్తి, 14వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ)లో నిర్దేశించబడినట్టి ఏదేని వివాదమును న్యాయనిర్ణయము చేయుటకై అపిలేటు ట్రిబ్యునలుకు దరఖాస్తు చేసుకొనవచ్చును. వివాదముల పరిష్కారమునకు దరఖాస్తు మరియు అపిలేటు ట్రిబ్యునలుకు అపీళ్ళు.

(2) ప్రాధికార సంస్థచే చేయబడిన ఏదేని ఆదేశము, తీర్పు లేదా ఉత్తరువు ద్వారా వ్యధితులైన కేంద్ర ప్రభుత్వము లేదా ఒక రాజ్య ప్రభుత్వము లేదా ఒక స్థానిక ప్రాధికార సంస్థ లేదా ఎవరేని వ్యక్తి అపిలేటు ట్రిబ్యునలుకు అపీలు చేసుకొనవచ్చును.

---

1. (26-05-2017 నుండి) 2017లోని 7వ చట్టపు 168వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.

(3) ఉప–పరిచ్ఛేదము (2) క్రింద ప్రతియొక అపీలు, ప్రాధికార సంస్థచే చేయబడిన ఆదేశము లేదా ఉత్తరువు లేదా తీర్పు నకలును కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా స్థానిక ప్రాధికార సంస్థ లేదా వ్యధితుడైన వ్యక్తి అందుకొనిన తేదీ నుండి ముప్పది దినముల కాలావధిలోగా దాఖలు చేయబడవలెను మరియు అది అట్టి విహితపరచబడునట్టి ప్రరూపములో ఉండి అట్టి రీతిలో సత్యాపనము చేయబడవలెను మరియు విహితపరచబడునట్టి ఫీజును దానితో పాటుగా చెల్లించవలెను.

అయితే, అపిలేటు ట్రిబ్యునలు, సదరు కాలావధిలోగా ఏదేని అపీలును దాఖలు చేయకపోవుటకు తగిన కారణమున్నదని అది సంతృప్తిచెందినయెడల, ముప్పది దినముల కాలావధి ముగిసిన తరువాత ఏదేని అపీలును అది స్వీకరించవచ్చును.

(4) ఉప–పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తును లేదా ఉప–పరిచ్ఛేదము (2) క్రింద అపీలును స్వీకరించిన మీదట అపిలేటు ట్రిబ్యునలు, వివాద లేదా అపీలు పక్షకారులు విన్నవించు కొనుటకు ఒక అవకాశమును ఇచ్చిన తరువాత అది ఉచితమని భావించునట్టి ఉత్తరువులను జారీ చేయవచ్చును.

(5) అపిలేటు ట్రిబ్యునలు చేసిన ప్రతియొక ఉత్తరువు నకలును అది వివాద లేదా అపీలు పక్షకారులు మరియు ప్రాధికార సంస్థకు సందర్భాన్నిబట్టి పంపించవలెను.

(6) ఉప–పరిచ్ఛేదము (1) క్రింద చేసిన దరఖాస్తు లేదా ఉప–పరిచ్ఛేదము (2) క్రింద చేసిన అపీలును అది సాధ్యమైనంత త్వరగా పరిశీలించవలెను మరియు దరఖాస్తు లేదా అపీలు సందర్భాన్నిబట్టి అందిన తేదీ నుండి తొంభై దినములలోగా దరఖాస్తు లేదా అపీలును అంతిమముగా పరిష్కరించుటకై అది ప్రయత్నము చేయవలెను:

అయితే, ఏదేని అట్టి దరఖాస్తు లేదా అపీలును సదరు తొంభై దినముల కాలావధిలోగా పరిష్కరించలేక పోయినపుడు, అపిలేటు ట్రిబ్యునలు ఆ కాలావధి లోపల సదరు దరఖాస్తు లేదా అపీలును పరిష్కరించనందుకు గల కారణాలను వ్రాతపూర్వకంగా నమోదు చేయవలెను.

(7) అపిలేటు ట్రిబ్యునలు, ఉప–పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని దరఖాస్తులో చేసిన ఏదేని వివాదము యొక్క లేదా ఉప–పరిచ్ఛేదము (2) క్రింద దాఖలు చేసిన అపీలులో నిర్దేశించబడినట్టి ప్రాధికార సంస్థ చేసిన ఏదేని ఆదేశము లేక ఉత్తరువు లేదా తీర్పు యొక్క చట్టబద్ధత లేదా ఔచిత్యము లేదా ఖచ్చితత్వమును పరిశీలించే నిమిత్తము అది సొంతముగా లేదా ఇతర విధముగా అట్టి దరఖాస్తు లేదా అపీలును పరిష్కరించుటకు సంబంధిత రికార్డులను తెప్పించుకొనవచ్చును మరియు అది ఉచితమని భావించునట్టి ఉత్తరువులను చేయవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు స్వరూపము.

14బీ. (1) అపిలేటు ట్రిబ్యునలు, ఛైర్‌పర్సన్ మరియు ఇద్దరు కంటే ఎక్కువ కాకుండా సభ్యులను కలిగియుండవలెను, వీరు కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమించబడవలెను.

(2) భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి కేంద్ర ప్రభుత్వము అపీలు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల ఎంపికను చేయవలెను.

(3) ఈ చట్టములోని నిబంధనలకు అధ్యధీనమై,–

(ఎ) అపిలేటు ట్రిబ్యునలు యొక్క అధికారితా పరిధిని దాని యొక్క బెంచ్‌లు (న్యాయ పీఠములు) వినియోగించవచ్చును;

(బి) అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ సబబని భావించునట్టి ట్రిబ్యునలు యొక్క ఒకరు లేక ఇద్దరు సభ్యులతో అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్‌చే ఒక బెంచ్ (న్యాయ పీఠము) ఏర్పాటు చేయబడవచ్చును;

(సి) అపిలేటు ట్రిబ్యునలు బెంచ్‌లు (న్యాయ పీఠములు) సాధారణముగా కొత్త ఢిల్లీలోను మరియు అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్‌ను సంప్రదించి కేంద్ర ప్రభుత్వము అధిసూచించునట్టి ఇతర ప్రాంతములలోను పనిచేయవలెను;

(డి) కేంద్ర ప్రభుత్వము, అపిలేటు ట్రిబ్యునలు యొక్క ప్రతియొక బెంచ్ (న్యాయ పీఠము) తన అధికారితా పరిధిని వినియోగించుటకు సంబంధించిన ప్రాంతములను అధిసూచించవలెను.

(4) ఉప–పరిచ్ఛేదము (2)లో ఏమిఉన్నప్పటికీ, అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్, అట్టి ట్రిబ్యునలు యొక్క సభ్యుడిని ఒక బెంచ్ (న్యాయ పీఠము) నుండి మరొక బెంచ్‌కు (న్యాయ పీఠమునకు) బదిలీ చేయవచ్చును.

(5) ఏదేని కేసు లేదా విషయమును విచారణ చేయునపుడు ఏ దశలోనైనా, అట్టి కేసు లేదా విషయము ఇద్దరు సభ్యులతో కూడి ఉన్న బెంచ్ (న్యాయ పీఠము) విచారణ జరుపవలసిన స్వభావమునకు చెందినదని అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా సభ్యునికి తోచినచో, ఛైర్‌పర్సన్ ఉచితమని భావించినట్టి బెంచ్‌కు (న్యాయ పీఠమునకు) అట్టి కేసు లేదా విషయమును ఛైర్‌పర్సన్ బదిలీ చేయవచ్చును.

14సీ. ఒక వ్యక్తి,– ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల నియామకమునకు అర్హతలు.

(ఎ) ఛైర్‌పర్సన్ విషయములో, అతను సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తిగా లేదా ఉన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న లేక ఉండి ఉన్ననే తప్ప;

(బి) సభ్యుని విషయములో అతను రెండు సంవత్సరములకు తక్కువ కాకుండా భారత ప్రభుత్వ కార్యదర్శి లేదా కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వములో దానికి సమానమైన ఏదేని పదవిని నిర్వహించిన లేదా సాంకేతిక పరిజ్ఞానము, టెలికమ్యూనికేషను, పరిశ్రమ, వాణిజ్య లేదా పరిపాలన రంగములో ప్రావీణ్యము కలిగివున్న వ్యక్తి అయి ఉండిననే తప్ప,

అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా సభ్యునిగా నియమింపబడుటకు అర్హుడు కాదు.

14డీ. అపీలు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ మరియు ప్రతియొక ఇతర సభ్యుడు అతను పదవిలో చేరిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు పదవియందుండవలెను. పదవీకాలము.

అయితే ఛైర్‌పర్సన్ లేదా ఇతర సభ్యుడు,–

(ఎ) ఛైర్‌పర్సన్ విషయములో, డెబ్బది సంవత్సరముల వయస్సు;

(బి) ఎవరేని ఇతర సభ్యుని విషయములో, అరవై ఐదు సంవత్సరముల వయస్సు.

–నిండిన తరువాత పదవియందుండరాదు.

14ఈ. అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించవలసిన జీతము మరియు బత్తెములు మరియు ఇతర నిబంధనలు మరియు సేవా షరతులు విహితపరచబడునట్లుండవలెను. నిబంధనలు మరియు సేవా షరతులు.

అయితే, అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని జీతము మరియు బత్తెములుగాని లేక ఇతర నిబంధనలు మరియు సేవా షరతులు గాని నియామకము తరువాత అతనికి అననుకూలముగా మార్చబడరాదు.

ఖాళీలు.

14ఎఫ్. తాత్కాలిక గైరుహాజరు కానట్టి ఏదేని ఇతర కారణమునకు అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని పదవిలో ఏదేని ఖాళీ ఏర్పడినపుడు కేంద్ర ప్రభుత్వము, అట్టి ఖాళీని భర్తీ చేయుటకు ఈ చట్టపు నిబంధనల ననుసరించి మరొక వ్యక్తిని నియమించవలెను మరియు ఖాళీని భర్తీచేసిన దశ నుండి అపిలేటు ట్రిబ్యునలు సమక్షమున శాసనిక చర్యలను కొనసాగించవచ్చును.

తొలగింపు మరియు రాజీనామా.

14జి. (1) కేంద్ర ప్రభుత్వము,-

(ఎ) దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడిన; లేదా

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో, నీతిబాహ్యతతో కూడియున్న అపరాధమునకు దోషస్థాపితుడైన; లేదా

(సి) ఛైర్‌పర్సన్ లేదా సభ్యునిగా వ్యవహరించుటకు శారీరకముగా లేదా మానసికముగా అసమర్థుడైన; లేదా

(డి) ఛైర్‌పర్సన్ లేదా సభ్యునిగా అతని కృత్యములకు ప్రతికూలముగా పరిణమించదగు అట్టి విత్తీయ లేదా ఇతర హితమును ఆర్జించిన; లేదా

(ఇ) ప్రజాహితమునకు ప్రతికూలముగా అతను పదవిలో కొనసాగుటకు తన పదవిని దుర్వినియోగపరచిన.

అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా ఎవరేని సభ్యుడిని పదవి నుండి తొలగించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా సభ్యుడు, కేంద్ర ప్రభుత్వము ఇందు గురించి చేయుచున్న నిర్దేశంపై సర్వోన్నత న్యాయస్థానము ఇందు కోసం అది నిర్దేశించునట్టి కార్యవిధానం ప్రకారము అది నిర్వహించిన ఒక విచారణపై ఛైర్‌పర్సన్ లేదా ఒక సభ్యుడిని అట్టి కారణము లేదా కారణములపై తొలగించవలసి ఉన్నదని అది నివేదించిననే తప్ప ఆ ఉప-పరిచ్ఛేదములోని ఖండము (డి) లేదా ఖండము (ఇ)లో నిర్దేశించిన కారణముపై పదవి నుండి తొలగించబడరాదు.

(3) కేంద్ర ప్రభుత్వము, అట్టి నిర్దేశముపై సర్వోన్నత న్యాయస్థానము యొక్క నివేదిక అందిన మీదట కేంద్ర ప్రభుత్వము ఒక ఉత్తరువు జారీచేయువరకు, ఉప-పరిచ్ఛేదము (2) క్రింద సర్వోన్నత న్యాయస్థానమునకు చేయబడిన నిర్దేశమునకు సంబంధించి అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ లేదా సభ్యుడిని పదవి నుండి సస్పెండు చేయవచ్చును.

[1][ఛైర్‌పర్సన్ మరియు సభ్యుని అర్హతలు, నిబంధనలు మరియు సేవా షరతులు.

14జిఏ. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ [2][ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టము, 2021] ప్రారంభము తరువాత నియమించబడిన అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యుల అర్హతలు, నియామకము, పదవీకాలము, జీతములు మరియు బత్తెములు, రాజీనామా, తొలగింపు మరియు ఇతర నిబంధనలు మరియు సేవా షరతులు [2][ఆ చట్టములోని అధ్యాయము-II యొక్క నిబంధనల ద్వారా నిర్వహించబడవలెను.]

---

1. (26-5-2017 నుండి) 2017లోని 7వ చట్టపు 168వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.
2. (4-4-2021 నుండి) 2021లోని 33వ చట్టపు 20వ పరిచ్ఛేదము ద్వారా "విత్తీయ చట్టము, 2017 యొక్క అధ్యాయము-VI లోని భాగము-XIV, ఆ చట్టపు 184వ పరిచ్ఛేదపు నిబంధనల ద్వారా నిర్వహించబడవలెను"కు బదులుగా ఉంచబడినది.

అయితే, విత్తీయ చట్టము, 2017లోని అధ్యాయము-VIలో భాగము-XIV ప్రారంభమునకు ముందు నియమించబడిన ఛైర్‌పర్సన్ మరియు సభ్యుడు, విత్తీయ చట్టము, 2017లోని 184వ పరిచ్ఛేదములోని నిబంధనలు అమలులోనికి రానట్లుగా భావించి, ఈ చట్టము మరియు అందు చేయబడిన నియమముల క్రింద నిబంధనల ద్వారా నిర్వహించబడుట కొనసాగవలెను.]

అపిలేటు ట్రిబ్యునలు సిబ్బంది.

14హెచ్. (1) కేంద్ర ప్రభుత్వము అది సముచితమని భావించునట్టి అధికారులు మరియు ఉద్యోగులను అపిలేటు ట్రిబ్యునలుకు సమకూర్చవలెను.

(2) అపిలేటు ట్రిబ్యునలు అధికారులు మరియు ఉద్యోగులు దాని ఛైర్‌పర్సన్ సాధారణ అధీక్షణ క్రింద తమ కృత్యములను నిర్వర్తించవలెను.

(3) అపిలేటు ట్రిబ్యునలు అధికారులు మరియు ఉద్యోగుల జీతములు మరియు బత్తెములు మరియు ఇతర సేవా షరతులు విహితపరచబడునట్లుగా ఉండవలెను.

బెంచ్‌ల (న్యాయ పీఠముల) మధ్య కార్యకలాపముల విభజన.

14ఐ. బెంచ్‌ల (న్యాయ పీఠముల) ఏర్పాటు జరిగినపుడు, అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ బెంచ్‌ల (న్యాయ పీఠముల) మధ్య అపిలేటు ట్రిబ్యునలు కార్యకలాపములను విభజన చేయుటకు ఆయా సమయములందు అధిసూచన ద్వారా నిబంధనలను చేయవచ్చును మరియు ప్రతియొక బెంచ్ (న్యాయ పీఠము) నిర్వహించునట్టి విషయముల కొరకు కూడా నిబంధన చేయవచ్చును.

కేసులను బదిలీ చేయుటకై ఛైర్‌పర్సన్ అధికారము.

14జే. పక్షకారులలో ఎవరేని దరఖాస్తు చేసిన మీదట మరియు పక్షకారులకు నోటీసు ఇచ్చిన పిమ్మట, మరియు అతను ఆకర్ణింపబడుటకు కోరునట్టి వాటిని ఆకర్ణించిన తరువాత లేదా తనంతతానుగా అట్టి నోటీసు లేకుండా అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్, ఒక బెంచ్ (న్యాయ పీఠము) సమక్షమునందు పరిష్కారము కొరకు విచారణలో ఉన్న ఏదేని కేసును ఏదేని ఇతర బెంచ్‌కు (న్యాయ పీఠమునకు) బదిలీ చేయవచ్చును.

మెజారిటీ ద్వారా నిర్ణయము.

14కే. ఇద్దరు సభ్యులతో కూడిన అపిలేటు ట్రిబ్యునలు బెంచ్ (న్యాయ పీఠము) సభ్యులు ఏదేని అంశముపై అభిప్రాయముతో విభేదించినపుడు వారు విభేదించిన అంశము లేదా అంశములను తెలియజేయవలెను మరియు దానిని అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్‌కు నిర్దేశించవలెను. అతను తనంతతానుగా ఆ అంశము లేక అంశములను ఆకర్ణించవలెను మరియు అట్టి అంశము లేదా అంశములు మొదట ఆకర్ణించిన వారితో సహా ఆ కేసును ఆకర్ణించిన మెజారిటీ అభిప్రాయము ప్రకారము నిర్ణయించబడవలెను.

ప్రజా సేవకులుగా సభ్యులు మొదలగువారు.

14ఎల్. అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్, సభ్యులు మరియు ఇతర అధికారులు మరియు ఉద్యోగులు భారత శిక్షాస్మృతి (1860లోని 45వది) లోని 21వ పరిచ్ఛేదపు అర్థము లోపల ప్రజా సేవకులుగా భావించబడవలెను.

పెండింగులో ఉన్న కేసుల బదిలీ.

14ఎమ్. ఈ చట్టము క్రింద అపిలేటు ట్రిబ్యునలు ఏర్పాటు తేదీకి సరిగ్గా ముందు ప్రాధికార సంస్థ సమక్షములో వివాదముల న్యాయ నిర్ణయము కొరకు పెండింగులో ఉన్న అన్ని దరఖాస్తులు అట్టి ట్రిబ్యునలుకు ఆ తేదీన అంతరణ కావలెను.

అయితే, భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2000 (2000లోని 2వది) ప్రారంభమునకు సరిగ్గా ముందు ఉన్నట్టి అధ్యాయము-IVలోని నిబంధనల క్రింద న్యాయ నిర్ణయము చేయబడుచున్నట్టి అన్ని వివాదములను ఈ చట్టము క్రింద అపిలేటు ట్రిబ్యునలు ఏర్పాటు వరకు ఆ అధ్యాయములో ఉన్నట్టి నిబంధనల ప్రకారము ప్రాధికార సంస్థ న్యాయ నిర్ణయము చేయుట కొనసాగవలెను.

అంతేకాకుండా, మొదటి వినాయింపులో పేర్కొన్నట్టి అన్ని కేసులు, 14వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన అపిలేటు ట్రిబ్యునలుకు వెంటనే ప్రాధికార సంస్థచే బదిలీ కావలెను.

అపీళ్ళ బదిలీ.

14ఎన్. (1) భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2000 (2000లోని 2వది) ప్రారంభమునకు సరిగ్గా ముందు ఉన్నత న్యాయస్థానము సమక్షములో విచారణలో ఉన్న అన్ని అపీళ్ళు, 14వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన అపిలేటు ట్రిబ్యునలుకు బదిలీ కావలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉన్నత న్యాయస్థానము నుండి అపీలు ట్రిబ్యునలుకు ఏదేని అపీలు అంతరణ అయినపుడు,-

(ఎ) అట్టి అంతరణ తరువాత ఉన్నత న్యాయస్థానము వీలైనంత త్వరగా అట్టి అపీలుకు చెందిన రికార్డులను అపిలేటు ట్రిబ్యునలుకు పంపవలెను; మరియు

(బి) అపిలేటు ట్రిబ్యునలు, అట్టి రికార్డులను పొందిన తరువాత అట్టి అంతరణకు ముందు అయినంతవరకు చేరుకొన్న దశ నుండి లేదా ఏదేని అంతకు ముందున్న దశ నుండి లేదా అపిలేటు ట్రిబ్యునలు ఉచితమని భావించునట్లు సరికొత్తగా అట్టి అపీలును విచారించుటకు ఉపక్రమించవలెను.

సివిలు న్యాయస్థానమునకు అధికారితా పరిధి లేకుండుట.

15. ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద అధికారమీయబడిన అపిలేటు ట్రిబ్యునలు ఏదేని విషయమును నిర్ధారించుటకు సంబంధించి ఏ సివిలు న్యాయస్థానము ఏదేని దావా లేదా శాసనిక చర్యను విచారణకు స్వీకరించుటకు అధికారితా పరిధిని కలిగియుండదు మరియు ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద ప్రదత్తము చేయబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని తీసుకొనిన లేదా తీసుకొనవలసిన ఏదేని చర్యకు సంబంధించి ఏదేని న్యాయస్థానము లేదా ఇతర ప్రాధికార సంస్థచే నిషేధాజ్ఞ మంజూరు చేయబడరాదు.

అపిలేటు ట్రిబ్యునలు ప్రక్రియా విధానము మరియు అధికారములు.

16. (1) అపిలేటు ట్రిబ్యునలు, సివిలు ప్రక్రియాస్మృతి, 1908 (1908లోని 5వది) ద్వారా నిబంధించబడిన ప్రక్రియకు బద్ధమైవుండదు. అయితే సహజసిద్ధ న్యాయ సూత్రములచే మార్గదర్శకము చేయబడవలెను మరియు ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, అపిలేటు ట్రిబ్యునలు తన సొంత ప్రక్రియను క్రమబద్ధం చేసుకొనుటకు అధికారములను కలిగియుండవలెను.

(2) అపిలేటు ట్రిబ్యునలు ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, ఈ క్రింది విషయములకు సంబంధించి ఒక దావాను విచారించునపుడు సివిలు ప్రక్రియాస్మృతి, 1908 (1908లోని 5వది) క్రింద సివిలు న్యాయస్థానమునకు నిహితమైన అవే అధికారములను కలిగియుండవలెను, అవేవనగా:-

(ఎ) ఎవరేని వ్యక్తిని సమను చేయుటకు మరియు అతను తప్పనిసరిగా హాజరగునట్లు చూచుటకు మరియు అతనిని ప్రమాణముపై పరీక్షించుటకు;

(బి) దస్తావేజులను కనిపెట్టి మరియు దాఖలు చేయమని కోరుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యమును పొందుట;

(డి) భారత సాక్ష్య చట్టము, 1872 (1872లోని 1వది) లోని 123 మరియు 124 పరిచ్ఛేదముల నిబంధనలకు అధ్యధీనమై ఏదేని కార్యాలయము నుండి ఏదేని పబ్లిక్ రికార్డును లేదా దస్తావేజును లేదా అట్టి రికార్డు లేదా దస్తావేజు ప్రతిని అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను లేదా దస్తావేజులను పరీక్షించుటకై కమీషన్లను జారీచేయుట;

(ఎఫ్) తన నిర్ణయములను పునఃసమీక్షించుట;

(జి) ఉపేక్షించినందుకు దరఖాస్తును కొట్టివేయుట లేదా ఏకపక్షముగా నిర్ణయించుట;

(హెచ్) ఏదేని దరఖాస్తును ఉపేక్షించినందుకు కొట్టివేసిన ఉత్తరువు లేదా ఏకపక్షముగా జారీచేసిన ఏదేని ఉత్తరువును రద్దుచేయుట; మరియు

(ఐ) విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(3) అపిలేటు ట్రిబ్యునలు సమక్షములోని ప్రతియొక శాసనిక చర్య భారత శిక్షాస్మృతి (1860లోని 45వది)లోని 193 మరియు 228 పరిచ్ఛేదముల అర్థ పరిధిలో మరియు 196వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము ఒక న్యాయిక శాసనిక చర్యగా భావించబడవలెను మరియు అపిలేటు ట్రిబ్యునలు, క్రిమినల్ ప్రక్రియాస్మృతి, 1973 (1974లోని 2వది)లోని 195వ పరిచ్ఛేదము మరియు అధ్యాయము-XXVI ప్రయోజనముల నిమిత్తము ఒక సివిలు న్యాయస్థానముగా భావించబడవలెను.

న్యాయ ప్రాతినిధ్యమునకు హక్కు.

17. దరఖాస్తుదారు లేదా అపీలుదారు, అపిలేటు ట్రిబ్యునలు సమక్షములో అతని లేదా దాని కేసును దాఖలు చేయుటకు వ్యక్తిగతముగా హాజరుకావచ్చును లేదా ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది చార్టర్డ్ అక్కౌంటెంట్లను లేదా కంపెనీ కార్యదర్శులను లేదా కాస్ట్ అక్కౌంటెంట్లను లేదా లీగల్ ప్రాక్టీషనర్లను లేదా తన అధికారులలో ఎవరికైనా ప్రాధికారమీయవచ్చును.

**విశదీకరణ:-** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము,-

(ఎ) "చార్టర్డ్ అక్కౌంటెంట్" అనగా చార్టర్డ్ అక్కౌంటెంట్ల చట్టము, 1949 (1949లోని 38వది)లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్వచించినట్లుగా మరియు ఆ చట్టములోని 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు ధ్రువపత్రమును పొందిన చార్టర్డ్ అక్కౌంటెంటు అని అర్థము;

(బి) "కంపెనీ సెక్రటరీ" అనగా కంపెనీ సెక్రటరీల చట్టము, 1980 (1980లోని 56వది) లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి)లో నిర్వచించినట్లుగా మరియు ఆ చట్టములోని 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు ధ్రువపత్రమును పొందిన కంపెనీ సెక్రటరీ అని అర్థము;

(సి) "కాస్ట్ అక్కౌంటెంట్" అనగా కాస్ట్ మరియు వర్క్స్ అక్కౌంటెంట్స్ చట్టము, 1959 (1959లోని 23వది)లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్వచించినట్లుగా మరియు ఆ చట్టములోని 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు ధ్రువపత్రమును పొందిన కాస్ట్ అక్కౌంటెంట్ అని అర్థము;

(డి) "లీగల్ ప్రాక్టీషనర్" అనగా ఒక న్యాయవాది, వకీలు లేదా ఏదేని ఉన్నత న్యాయస్థానము యొక్క అటార్నీ అని అర్థము మరియు ఈ పదబంధ పరిధిలో ప్రాక్టీసులో ఉన్న ప్లీడరు చేరివుందురు.

సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు.

18. (1) సివిలు ప్రక్రియాస్మృతి, 1908 (1908లోని 5వది) లేదా ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికీ, అపిలేటు ట్రిబ్యునలు యొక్క వ్యాజ్యకాలీన ఉత్తరువు కాని ఏదేని ఉత్తరువుపై, ఆ స్మృతిలోని 100వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన ఒకటి లేక అంతకంటే ఎక్కువ కారణములపై సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును.

(2) పక్షకారుల సమ్మతితో అపిలేటు ట్రిబ్యునలుచే చేయబడిన ఏదేని నిర్ణయము లేదా ఉత్తరువుపై ఎట్టి అపీలు ఉండదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతియొక అపీలు, అట్టి అపీలు ఏ నిర్ణయము లేదా ఏ ఉత్తరువుపై చేయబడునో అట్టి నిర్ణయము లేదా ఉత్తరువు తేదీ నుండి తొంభై దినముల కాలావధిలోగా దాఖలు చేయవలెను.

అయితే సర్వోన్నత న్యాయస్థానము, అపీలుదారు సకాలములో అపీలును దాఖలు చేయకపోవుటకు తగిన కారణము ఉన్నదని సంతృప్తిచెందినచో సదరు తొంభై దినముల కాలావధి ముగిసిన తరువాత అట్టి అపీలును విచారణకు స్వీకరించవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు జారీచేసిన ఉత్తరువులు డిక్రీగా అమలు చేయదగినట్లు ఉండుట.

19. (1) ఈ చట్టము క్రింద అపిలేటు ట్రిబ్యునలు జారీచేసిన ఉత్తరువు సివిలు న్యాయస్థానపు డిక్రీవలె, అపిలేటు ట్రిబ్యునలుచే అమలు చేయబడదగినదిగా ఉండవలెను మరియు దీని నిమిత్తము సివిలు న్యాయస్థానపు అధికారములను అన్నింటిని అపిలేటు ట్రిబ్యునలు కలిగియుండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, అపిలేటు ట్రిబ్యునలు, దానిచే చేయబడిన ఏదేని ఉత్తరువును స్థానిక అధికారితా పరిధిని కలిగియున్న ఒక సివిలు న్యాయస్థానమునకు పంపించవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు ఉత్తరువులను పాటించుటకు బుద్ధి పూర్వకముగా విఫలమైనందుకు శాస్తి.

20. ఎవరేని వ్యక్తి అపిలేటు ట్రిబ్యునలు ఉత్తరువును పాటించుటకు బుద్ధిపూర్వకముగా విఫలమైనచో, అతను ఒక లక్షరూపాయల వరకు పొడిగించదగు జరిమానాతోను మరియు రెండవ లేదా తదుపరి అపరాధమునకు రెండు లక్షల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతోను మరియు అట్టి ఉల్లంఘన కొనసాగినచో, అట్టి ఉపేక్ష కొనసాగుతున్న సమయములో ప్రతియొక రోజుకు రెండు లక్షల వరకు పొడిగించదగు అదనపు జరిమానాతోను శిక్షింపబడవలెను.]

## అధ్యాయము-V

## విత్తీయ, లెక్కలు మరియు ఆడిటు

కేంద్ర ప్రభుత్వముచే అనుదానములు.

21. కేంద్ర ప్రభుత్వము, ఇందు నిమిత్తము శాసనము ద్వారా పార్లమెంటుచే తగిన వినియోజనము చేయబడిన తరువాత, ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు లేదా వారికి సంబంధించి చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు పింఛనుతో సహా ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతములు మరియు బత్తెములు మరియు పరిపాలక ఖర్చులకు చెల్లించుటకు అవసరమైనట్టి డబ్బు మొత్తముల అనుదానములను చేయవచ్చును.

22. (1) భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ సాధారణ నిధి అనబడు ఒక నిధిని ఏర్పాటు చేయవలెను మరియు ఈ క్రింది వాటిని దానికి జమ చేయవలెను– నిధి.

(ఎ) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే స్వీకరించబడిన అన్ని అనుదానములు, ఫీజులు మరియు ఛార్జీలు; మరియు

(బి) కేంద్ర ప్రభుత్వముచే నిర్ణయించబడునట్టి ఇతర వనరుల నుండి ప్రాధికార సంస్థచే స్వీకరించబడిన అన్ని మొత్తములు.

(2) నిధిని ఈ క్రింది వాటి కొరకు,–

(ఎ) ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు లేదా వారికి సంబంధించి చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు పింఛనుతో సహా ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతములు మరియు బత్తెములు మరియు పరిపాలక ఖర్చులను; మరియు

(బి) ఈ చట్టము ద్వారా దాని ఉద్దేశ్యములు మరియు ప్రయోజనముల నిమిత్తము ప్రాధికారమీయబడిన ఖర్చులను చెల్లించుటకు వర్తింపజేయవలెను.

23. (1) ప్రాధికార సంస్థ, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సంప్రదింపుతో కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపములో లెక్కలను మరియు ఇతర సంబంధిత రికార్డులను సక్రమముగా నిర్వహించవలెను మరియు లెక్కల వార్షిక వివరణను తయారు చేయవలెను. లెక్కలు మరియు ఆడిటు.

(2) ప్రాధికార సంస్థ లెక్కలు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌చే నిర్దిష్టపరచబడునట్టి అంతరావధులలో అతనిచే ఆడిటు చేయబడవలెను మరియు అట్టి ఆడిటు సందర్భముగా చేసిన ఏదేని ఖర్చును భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌కు ప్రాధికార సంస్థ చెల్లించవలెను.

[1][విశదీకరణ:– సందేహములను తొలగించుటకుగాను, అపిలేటు ట్రిబ్యునలుకు అపీలు చేసుకొనదగినవిగా ఉండినట్టి 11వ పరిచ్ఛేదము మరియు 13వ పరిచ్ఛేదములోని ఉప–పరిచ్ఛేదము (1) మరియు ఉప–పరిచ్ఛేదము (2)లో ఖండము (బి) క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో ప్రాధికార సంస్థ తీసుకొనిన నిర్ణయములు ఈ పరిచ్ఛేదము క్రింద ఆడిటుకు అధ్యధీనమై ఉండవని ఇందు మూలముగా ప్రఖ్యానించడమైనది.]

(3) భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ మరియు ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ లెక్కలను ఆడిటు చేయుటకు సంబంధించి అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి ప్రభుత్వ లెక్కలను ఆడిటు చేయుటకు సంబంధించి సాధారణముగా కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కలిగియున్నట్టి అవే హక్కులను, విశేషాధికారములను మరియు ప్రాధికారమును అట్టి ఆడిటు చేయు సందర్భములో కలిగియుండును మరియు ప్రత్యేకించి పుస్తకములను, లెక్కలను, సంబంధిత ఓచర్లను మరియు ఇతర దస్తావేజులను మరియు పత్రములను దాఖలు చేయమని కోరుటకు మరియు ప్రాధికార సంస్థ యొక్క ఏవేని కార్యాలయములను తనిఖీ చేయుటకు హక్కు కలిగియుండును.

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 12వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.

(4) భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ లేదా ఈ విషయమై అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధృవీకరించబడిన ప్రాధికార సంస్థ లెక్కలను, దానిపై ఆడిటు రిపోర్టుతో సహా కేంద్ర ప్రభుత్వమునకు వార్షికముగా పంపవలెను మరియు ప్రభుత్వము దానిని పార్లమెంటు ప్రతియొక సదనము సమక్షములో ఉంచునట్లు చూడవలెను.

రిటర్నులు మొదలగు వాటిని కేంద్ర ప్రభుత్వమునకు పంపుట.

24. (1) ప్రాధికార సంస్థ, టెలికమ్యూనికేషను సేవల ప్రవర్ధనము పెంపుదల మరియు అభివృద్ధి కొరకు ఆయా సమయములలో కేంద్ర ప్రభుత్వము కోరునట్లుగా ఏదేని ప్రతిపాదిత లేదా ప్రస్తుతమున్న కార్యక్రమమునకు సంబంధించి విహితపరచబడునట్టి లేదా కేంద్ర ప్రభుత్వము అదేశించునట్టి సమయమునకు మరియు అట్టి ప్రరూపము మరియు రీతిలో అట్టి రిటర్నులను మరియు వివరణలను మరియు అట్టి వివరములను పంపించవలెను.

(2) ప్రాధికార సంస్థ ప్రతి సంవత్సరమునకు ఒకసారి, గత సంవత్సరములో తన కార్యకలాపముల సంక్షిప్త వార్షిక నివేదికను విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి సమయమున తయారుచేయవలెను మరియు ఆ నివేదిక ప్రతులను కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అందిన నివేదిక యొక్క ప్రతిని అది అందిన పిమ్మట వీలైనంత త్వరగా పార్లమెంటు ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

## అధ్యాయము-VI

## వివిధములు

ఆదేశములను జారీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ అధికారము.

25. (1) కేంద్ర ప్రభుత్వము, భారతదేశ సార్వభౌమాధికారము మరియు అఖండత, రాజ్య భద్రత, విదేశ రాజ్యములతో స్నేహపూర్వక సంబంధములు, ప్రజాశాంతి, సభ్యత లేక నీతి దృష్ట్యా, అది అవసరమని భావించునట్టి ఆదేశములను ప్రాధికార సంస్థకు ఆయా సమయములందు జారీచేయవచ్చును.

(2) పైన పేర్కొనిన నిబంధనలకు భంగము వాటిల్లకుండా, ప్రాధికార సంస్థ, తన అధికారములను వినియోగించుటలో లేదా తన కృత్యములను నిర్వర్తించుటలో, కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు వ్రాతపూర్వకముగా విధానపరమైన సమస్యలపై చేయునట్టి ఆదేశములకు బద్ధమై ఉండవలెను.

అయితే, అమలుకు సాధ్యమైనంతవరకు ప్రాధికార సంస్థ, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఏదేని ఆదేశము ఈయబడుటకు ముందుగా తన అభిప్రాయములను తెలియజేయుటకు దానికి ఒక అవకాశమును ఈయబడవలెను.

(3) కేంద్ర ప్రభుత్వ నిర్ణయము, అది విధానపరమైన సమస్యపై అయినను లేదా కాకున్ననూ, అంతిమమైనదైయుండవలెను.

ప్రాధికార సంస్థ యొక్క సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులు ప్రజా సేవకులుగా ఉండుట.

26. ప్రాధికార సంస్థ యొక్క సభ్యులు, అధికారులు మరియు ఇతర ఉద్యోగులందరు ఈ చట్టములోని ఏవేని నిబంధనల ననుసరించి పనిచేయునపుడు లేదా పని చేయుటకు ఉద్దేశించునపుడు భారత శిక్షాస్మృతి (1860లోని 45వది) లోని 21వ పరిచ్ఛేదపు అర్థములో ఉన్న ప్రజా సేవకులుగా భావింపబడవలెను.

27. ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద అధికారమీయబడిన ప్రాధికార సంస్థ ఏదేని విషయమును నిర్ధారించుటకు సంబంధించి ఏ సివిలు న్యాయస్థానము అధికారితా పరిధిని కలిగియుండదు. అధికారితా పరిధికి ప్రతిబంధకము.

28. ఈ చట్టము లేదా దాని క్రింద చేసిన నియమములు లేదా వినియమముల క్రింద సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనను కేంద్ర ప్రభుత్వము లేదా ప్రాధికార సంస్థ లేదా కేంద్ర ప్రభుత్వము యొక్క ఎవరేని అధికారి లేదా ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని సభ్యుడు అధికారి లేదా ఇతర ఉద్యోగులపై ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక ప్రొసీడింగులను వేయరాదు. సద్భావముతో చేసిన చర్యలకు రక్షణ.

29. ప్రాధికార సంస్థ ఆదేశములను ఒక వ్యక్తి ఉల్లంఘించినచో, అట్టి వ్యక్తి ఒక లక్షరూపాయల వరకు పొడిగించదగు జరిమానాతోను మరియు రెండవ లేదా తదుపరి అపరాధమునకు రెండు లక్షల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతోను మరియు అట్టి ఉల్లంఘన కొనసాగినచో అట్టి ఉపేక్ష కొనసాగుతున్న సమయములో ప్రతియొక రోజుకు రెండు లక్షల వరకు పొడిగించదగు అదనపు జరిమానాతోను శిక్షింపబడవలెను. ప్రాధికార సంస్థ యొక్క ఆదేశములను ఉల్లంఘించినందుకు శాస్తి.

30. (1) ఏదేని కంపెనీ ఈ చట్టము క్రింద అపరాధము చేసినపుడు ఆ అపరాధము జరిగినపుడు ఆ కంపెనీ వ్యాపార నిర్వహణకు ఇన్‌ఛార్జీగా ఉండి మరియు బాధ్యత వహించియుండిన ప్రతియొక వ్యక్తి అదే విధముగా ఆ కంపెనీయు అపరాధము చేసినట్లుగా భావించవలెను మరియు తదనుసారముగా చర్యలు తీసుకొనబడి మరియు శిక్షింపబడుటకు పాత్రులగును: కంపెనీలచే అపరాధములు.

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదములో ఉన్నదేది, ఎవరేని అట్టి వ్యక్తి తనకు తెలియకుండా అట్టి అపరాధము జరిగినదని లేక అట్టి అపరాధము జరుగుటను నివారించుటకు తాను తగిన శ్రద్ధనంతటిని తీసుకొనినట్లు అతను నిరూపించినచో అతను ఈ చట్టములోని ఏ శిక్షకు గురికాడు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, ఈ చట్టము క్రింద ఒక కంపెనీ ఏదేని అపరాధమును చేసియుండి మరియు ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి సమ్మతితో లేక తెలిసి ఉపేక్షించుట వలన లేదా ఆపాదించదగు ఏదేని అతని నిర్లక్ష్యము వలన జరిగినదని నిరూపించబడినపుడు అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడా అపరాధ కారణముగా దోషియని భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు తీసుకొనబడి మరియు శిక్షింపబడుటకు పాత్రులగును.

**విశదీకరణ:** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా నిగమ నికాయము అని అర్థము మరియు ఈ పద పరిధియందు ఒక ఫర్మ్ లేదా ఇతర వైయక్తిక వ్యక్తుల అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా, ఆ ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

31. (1) ఏదేని ప్రభుత్వ శాఖ ఈ చట్టము క్రింద ఒక అపరాధము చేసినపుడు, ఆ శాఖాధిపతి, తనకు తెలియకుండా అట్టి అపరాధము జరిగినదని లేదా అట్టి అపరాధము జరుగుటను నివారించుటకు తాను తగిన శ్రద్ధనంతటినీ తీసుకొనినట్లు అతను నిరూపించిననే తప్ప, అతను అట్టి అపరాధ కారణముగా దోషియని భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు తీసుకొనబడి శిక్షింపబడుటకు పాత్రుడగును. ప్రభుత్వ శాఖలచే అపరాధములు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము ఒక ప్రభుత్వ శాఖ ఏదేని అపరాధము చేసివుండి మరియు ఆ అపరాధము శాఖాధిపతి కాకుండా ఎవరేని అధికారి సమ్మతితో లేదా తెలిసి ఉపేక్షించుట వలన లేదా ఆపాదించదగు ఏదేని అతని నిర్లక్ష్యము వలన జరిగినదని నిరూపించబడినపుడు అట్టి అధికారి కూడా ఆ అపరాధ కారణముగా దోషి అని భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు తీసుకొనబడి మరియు శిక్షింపబడుటకు పాత్రుడగును.

సంపద మరియు ఆదాయముపై పన్ను నుండి మినహాయింపు.

32. సంపద పన్ను చట్టము, 1957 (1957లోని 27వది), ఆదాయపు పన్ను చట్టము, 1961 (1961లోని 43వది) లేదా సంపద, ఆదాయము, లాభము లేదా ఆర్జనలకు సంబంధించి ప్రస్తుతము అమలులో ఉన్నట్టి ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికీ, ప్రాధికార సంస్థ పొందిన తన సంపద, ఆదాయము, లాభము లేదా ఆర్జనలకు సంబంధించి సంపద పన్ను, ఆదాయపన్ను లేదా ఏదేని ఇతర పన్నును చెల్లించుటకు పాత్రులు కాకూడదు.

ప్రత్యాయోజనము చేయుట.

33. ప్రాధికార సంస్థ, వ్రాతపూర్వకమైన సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా అట్టి ఉత్తరువులో నిర్దిష్టపరచినట్లుగా ఏవేని షరతులు ఉన్నచో, అట్టి షరతులకు అధ్యధీనమై ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని సభ్యులు, అధికారి లేదా ఎవరేని ఇతర వ్యక్తికి అట్టి తన అధికారములు మరియు కృత్యములను ఈ చట్టము క్రింద (IVవ అధ్యాయము క్రింద వివాదములను పరిష్కరించుటకు మరియు 36వ పరిచ్ఛేదము క్రింద వినియమమును చేయుటకు తప్ప) అవసరమని భావించినట్లుగా ప్రత్యాయోజనము చేయవచ్చును.

అపరాధముల సంజ్ఞేయము.

34. (1) ప్రాధికార సంస్థ, చేసిన ఏదేని ఫిర్యాదుపై తప్ప ఈ చట్టము లేదా దాని క్రింద చేసిన నియమములు లేదా వినియమముల క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానము సంజ్ఞేయము చేయరాదు.

(2) అయితే, ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధము ప్రధాన మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు లేదా మొదటి తరగతి ప్రధాన జ్యుడిషియల్ మేజిస్ట్రేటు న్యాయస్థానమునకు క్రింది స్థాయి న్యాయస్థానము సంజ్ఞేయము చేయరాదు.

నియమములు చేయుటకు అధికారములు.

35. (1) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఈ చట్టపు ఉద్దేశ్యములను అమలుచేయుటకు నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన పేర్కొనిన అధికార వ్యాపకతకు భంగము కలుగకుండా అన్ని లేదా ఈ క్రింది ఏవేని విషయముల కొరకు అట్టి నియమములను చేయవచ్చును, అవేవనగా,-

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతము మరియు బత్తెములు మరియు ఇతర సేవా షరతులు.

[1][(ఎఎ) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6ఏ) క్రింద పాక్షిక కాల సభ్యులకు చెల్లించవలసిన బత్తెములు;]

(బి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఛైర్‌పర్సన్ అధికారములు మరియు కృత్యములు;

(సి) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద విచారణను నిర్వహించుటకు కార్య విధానము;

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 13వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.

[1][(సిఎ) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగుల జీతము మరియు బత్తెములు మరియు ఇతర సేవా షరతులు;]

(డి) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నిర్వహించవలసిన అవసరమున్నట్టి లెక్కల పుస్తకములు లేదా ఇతర దస్తావేజుల వర్గములు;

[1][(డిఎ) 14ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రరూపము, దాని పరిశీలన రీతి మరియు ఫీజు;

(డిబి)14ఈ పరిచ్ఛేదము క్రింద అపిలేటు ట్రిబ్యునలు ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించవలసిన జీతము మరియు బత్తెములు మరియు ఇతర నిబంధనలు మరియు సేవా షరతులు;

(డిసి)14హెచ్ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద అపిలేటు ట్రిబ్యునలు అధికారులు మరియు ఉద్యోగుల జీతము మరియు బత్తెములు మరియు ఇతర సేవా షరతులు;

(డిడి)16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (ఐ) క్రింద విహితపరచవలసిన అవసరమున్నట్టి సివిలు న్యాయస్థానము యొక్క ఏదేని ఇతర అధికారము;]

(ఇ) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడు దరఖాస్తును ఎట్టి కాలావధి లోపల చేయవలెనో అట్టి కాలావధి;

(ఎఫ్)23వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థ లెక్కలను నిర్వహించవలసి ఉన్నట్టి రీతి;

(జి) 24వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2) క్రింద కేంద్ర ప్రభుత్వమునకు రిటర్నులను మరియు నివేదికలను చేయవలసి ఉన్నట్టి సమయము మరియు ప్రరూపము మరియు రీతి;

(హెచ్) నియమముల ద్వారా విహితపరచు లేదా విహితపరచబడు లేదా చేయు నిబంధనకు సంబంధించి ఏదేని ఇతర విషయము.

36. (1) ప్రాధికార సంస్థ, అధిసూచన ద్వారా, ఈ చట్టములోని ఉద్దేశ్యములను అమలుపరచుటకై ఈ చట్టము మరియు దాని క్రింద చేసిన నియమములకు సంగతమైన వినియమములను చేయవచ్చును. వినియమములను చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకముగాను మరియు పైన పేర్కొనిన అధికారి సాధారణ వ్యాపకతకు భంగము లేకుండా ఈ క్రింది విషయాలన్నింటి కొరకైనను లేదా వాటిలో వేటికొరకైనను అట్టి వినియమములను చేయవచ్చును, అవేవనగా:-

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 13వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది.

(ఎ) ప్రాధికార సంస్థ సమావేశముల సమయములు మరియు ప్రదేశములు మరియు కార్యక్రమ వ్యవహారము కొరకు అవసరమైన కోరంతో సహా 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అట్టి సమావేశములో అనుసరించవలసిన కార్యవిధానము;

(బి) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ప్రాధికార సంస్థ సమావేశములోని కార్యక్రమ వ్యవహారము;

[1] * * * * *

(డి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని [2][ఖండము (బి)లోని ఉప-ఖండము (vii)] క్రింద ప్రాధికార సంస్థచే నిర్వహించబడు రిజిస్టరుకు సంబంధించిన విషయములు;

(ఇ) ఫీజు విధింపు మరియు అట్టి ఇతర ఆవశ్యకతల నిర్ధారణను పూర్తిచేసిన మీదట 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని [3][ఖండము (బి)లో ఉప-ఖండము (viii)] క్రింద రిజిస్టరు నకలును పొందవచ్చును;

(ఎఫ్)11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని [4][ఖండము (సి) క్రింద] ఫీజులు మరియు ఇతర ఛార్జీల విధింపు;

నియమములు మరియు వినియమములను పార్లమెంటు సమక్షమున ఉంచుట.

37. ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము మరియు ప్రతి వినియమము, దానిని తయారుచేసిన పిమ్మట వీలైనంత త్వరగా పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు దాని యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములో గాని లేదా వరుసగా వచ్చు రెండు లేదా అంతకంటే ఎక్కువ అధివేశనములలో గాని చేరియుండవచ్చును మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేదా వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో లేదా వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేదా నియమమును లేదా వినియమమును చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము లేక వినియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేదా సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని లేదా రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము లేదా వినియమము క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

కొన్ని శాసనములు వర్తించుట.

38. ఈ చట్టములోని నిబంధనలు, భారత టెలిగ్రాఫ్ చట్టము, 1885 (1885లోని 13వది) మరియు భారత వైర్‌లెస్ టెలిగ్రఫీ చట్టము, 1933 (1933లోని 17వది)లోని నిబంధనలకు అదనముగా ఉండవలెను మరియు ప్రత్యేకించి, ఈ చట్టములో ఉన్నదేది టెలిగ్రాఫ్ ప్రాధికార సంస్థ అధికారితా పరిధిలోనికి వచ్చే ఏదేని ప్రదేశమునకు సంబంధించి సదరు ప్రాధికార సంస్థచే వినియోగించబడు లేదా నిర్వర్తించబడు ఏవేని అధికారితా పరిధి, అధికారములు మరియు కృత్యములకు భంగము కలిగించదు.

---

1. (24-1-2000 నుండి) 2000లోని 2వ చట్టపు 14వ పరిచ్ఛేదము ద్వారా ఖండము (సి)ను వదిలివేయడమైనది.
2. (24-1-2000 నుండి) అదే చట్టపు 14వ పరిచ్ఛేదము ద్వారా "ఖండము (ఎల్) క్రింద"కు బదులుగా ఉంచడమైనది.
3. (24-1-2000 నుండి) అదే చట్టపు 14వ పరిచ్ఛేదము ద్వారా "ఖండము (ఎమ్) క్రింద"కు బదులుగా ఉంచడమైనది.
4. (24-1-2000 నుండి) అదే చట్టపు 14వ పరిచ్ఛేదము ద్వారా "ఖండము (పి) క్రింద"కు బదులుగా ఉంచడమైనది.

39. (1) ఈ చట్టపు నిబంధనలను అమలు జరుపుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో ప్రచురించిన ఉత్తరువు ద్వారా ఆ ఇబ్బందిని తొలగించుటకై అవసరమని తోచునట్టి ఈ చట్టపు నిబంధనలకు అసంగతముకాని అట్టి నిబంధనలను చేయవచ్చును. ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

అయితే, ఈ చట్టపు ప్రారంభపు తేదీ నుండి రెండు సంవత్సరములు ముగిసిన పిమ్మట ఈ పరిచ్ఛేదము క్రింద ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువు దానిని తయారుచేసిన పిమ్మట వెంటనే పార్లమెంటు ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

40. (1) భారత టెలికాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అధ్యాదేశము, 1997 (1997లోని 11వ అధ్యాదేశము)ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది. రద్దు మరియు వ్యావృత్తి.

(2) అట్టి రద్దు ఉన్నప్పటికినీ, సదరు అధ్యాదేశము క్రింద చేయబడినదేదీ లేదా తీసుకొనబడిన ఏదేని చర్య ఈ చట్టములోని తత్సమానమైన నిబంధనల క్రింద చేసినట్లు లేదా తీసుకొనినట్లుగా భావించబడవలెను.